షిర్డీ సాయిబాబాపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలి

రేపు నాగోల్‌లో సమావేశం

ఎల్బీనగర్, నవంబర్ 25: షిర్డీ సాయిబాబాపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు షిర్డీసాయి భక్త ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో ఈనెల 27న ఉదయం 9 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు చింత పల్లి సాయిసన్నిధి చైర్మన్ మంచికంటి ధనుంజయ్, దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా సంస్థాన్ ట్రస్టు మాజీ చైర్మన్ గుండ మల్లయ్య, డీడీ కాలనీ సాయిబాబా దేవాలయం కార్యదర్శి పీవీ సాయిలు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని అన్ని సాయిబాబా దేవాలయాల నిర్వాహకులతో జరిగే ఈ సమావేశానికి షిర్డీ సాయిబాబా దేవాలయం సీఈఓ గోరక్ష మహాదేవ్ గాడిల్కర్ ముఖ్యఅతిథిగా హాజరు కాను న్నట్లు తెలిపారు. తెలంగాణలోని అన్ని ప్రాం తాల సాయిబాబా దేవాలయాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొనాలన్నారు.

రేపు జాబ్‌మేళా

మేడ్చల్ కలెక్టరేట్:అల్వాల్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 27న జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక ప్రకటనలో తెలిపారు.10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డీ-ఫార్మా, బీ-ఫార్మా, ఎం-ఫార్మా చదివిన,ఆసక్తి గల యువతి, యువకులు WWW.NIC.G OV.IN పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకొని, ఉద యం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే జాబ్‌మేళాకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 986646 502 4, 73868094 22 సంప్రదించాలన్నారు.

హుండీ లెక్కింపు

కాప్రా, నవంబర్ 25: ఏఎస్‌రావునగర్ డివిజన్ కుషాయిగూడలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానం వారి నాలుగు నెలల హుండీని సోమవారం లెక్కించారు. దేవాదాయ శాఖ పరిశీలకులు ప్రణీత్ కుమార్, ఈఓ వీరేశం, ఆలయ అనువంశిక చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఆలయ అర్చకుల సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది. రూ.5లక్షల 83వేల280 ఆదాయం వచ్చినట్లు వారు వెల్లడించారు.

నేడు ఉచిత మధుమేహ వ్యాధి శిబిరం

కందుకూరు : ఈ నెల 26న మండల కేంద్రంలో కందుకూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తీగల జగదీశ్వర్‌రెడ్డి, కోశాధికారి కుంచకూరి వెంకటేశ్వర్ల గుప్తాలు తెలిపారు. మధుమేహ వ్యాధి గ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శివారు కాలనీల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, నవంబర్ 25 : శివారు కాలనీలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని శ్రీ గాయత్రీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైంది. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నెనావత్ సూర్య నాయక్, ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, చైతన్యరెడ్డి, గంగాధర్, జగదీష్‌నాయక్, శ్రీకాంత్, నాగేందర్, జగదీశ్వర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి సమస్యలు వివరిస్తున్న శ్రీగాయత్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి

మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి

బాక్స్ క్రికెట్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, నవంబర్ 25 : యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ రాఘవేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్‌ను ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీల నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలంటే పట్టుదల అవసరం అన్నారు. క్రమ శిక్షణ గల క్రీడాకారులు తప్పకుండా రాణిస్తారన్నారు. గత ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేసిందన్నారు. క్రీడా కారులకు తగిన ప్రోత్సాహం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, సిద్దాల పద్మ అంజయ్య, సిద్దాల బీరప్ప లావణ్య బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, నిర్వాహకులు పాల్గొన్నారు.

సింహగర్జనకు వేలాదిగా తరలిరావాలి

మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలని కోరుతూ మన్సూరాబాద్‌లో గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

ఎల్బీనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాల వద్ద మాలల సింహగర్జన గోడ పత్రికను ఆవిష్కరించిన దృశ్యం

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ సత్యనారాయణ

ఎల్బీనగర్, నవంబర్ 25 : మాలల సింహగర్జన సభకు కలిసికట్టుగా తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ సత్యనారాయణ అన్నారు. డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని కోరుతూ మన్సూరాబాద్ మాల సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి మాలలు కుటుంబ సమేతంగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం సీనియర్ నాయకులు మెరుగుమల్ల ఈశ్వర్, చంగల్ చంద్రమోహన్, నాగమల్ల భిక్షపతి, పార్శపు శ్రీధర్, మెరుగుమల్ల శ్రీకాంత్, రాజు, మహేందర్, సురేందర్, విజయ్‌కుమార్, నరేష్, రమేష్, జగన్, కిశోర్, సురేష్, శేఖర్, పలువురు మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ అంబేద్కర్, బీజేఆర్ విగ్రహాల వద్ద మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

ఎల్బీనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బీజేఆర్ విగ్రహాల వద్ద మాలల సింహగర్జన గోడ పత్రికలను ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ కొంగర నర్సింహారావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మాల లంతా ఐకమత్యంతో సింహగర్జనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై. యాదగిరి, గాలెంకి రాములు, కడారి పెంటయ్య, గద్ద శ్రీనివాస్, రవీందర్, చింతపల్లి కాశీనాథ్, బుంగ రాజు, పెరుమాళ్ల శంకరయ్య, నీలం కృష్ణ, నరేష్, అజయ్‌కుమార్, యాట సత్యనారాయణ, శ్రీనివాస్, జగన్, బాలకృష్ణ పాల్గొన్నారు.

సరూర్‌నగర్ డివిజన్‌లో మాలల సింహ గర్జన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బేర బాలకిషన్

కాంగ్రెస్, బీజేపీలకు మాలలు బుద్ధి చెప్పాలి

ఆర్కేపురం: హైదరాబాద్‌లో డిసెంబర్1న పరేడ్ గ్రౌండ్‌లో మాల సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన మాలల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేర బాలకిషన్ పిలుపు నిచ్చారు. మహేశ్వరం నియోజక వర్గం నుంచి సింహగర్జనకు వేలాదిగా మాలలు స్వచ్ఛందంగా తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. మనువాదుల పక్షాన చేరిన మందకృష్ణ కావాలో మాలలు కావాలో సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పూరితంగా వ్యవహరిస్తే మాలల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు ముచింతల జగన్, ఏనుక యాదయ్య, తదితరులు ఉన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 25: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అందించాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్ డిమాండ్ చేశారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్, డీఆర్‌ఓలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ. 6 వేలు, వృద్ధులు, వితంతువులకు రూ. 4వేల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయలేదని, పింఛ న్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దివ్యాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, జీఓను ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేట్ పరిశ్రమల్లో నిరుద్యోగ దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ADMISSION'S
SWAPNA SCHOOL OF NURSING
Admission are in Progress in GNM 3 yrs Course Swapna School of Nursing Eligibility criteria: intermediate or vocational MPHW With 40% English must Contact details:
9603655595, 9550056348

విద్యార్థులు సన్మార్గంలో పయనించాలి

ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కలిపిస్తున్న ఎస్ఐ సైదులు

కందుకూరు, నవంబర్ 25 : విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా, సన్మార్గంలో పయనించాలని కందుకూరు పోలీస్ స్టేషన్ ఎస్సై సైదులు తెలిపారు. మండల పరిధిలోని నేదునూరులో గల మండల ప్రభుత్వ మోడల్ స్కూల్,కళాశాలలో ప్రహరీ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న సమయంలో 100 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని కోరారు.బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు.

అనంతరం క్లబ్ ప్రెసిడెంట్‌గా ఎస్సై సైదులు, వైస్ ప్రెసిడెంట్‌గా ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టరు వెంకట్ నారాయణ, 6వ తరగతి నుంచి 10తరగతి వరకు విద్యార్థులు సభ్యులుగా వ్యవహరిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు: తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడును సోమవారం పలువురు టీఎన్‌జీఓస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జేఏసీ చైర్మన్, టీఎన్‌జీఓస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, ఉపాధ్యక్షులు చిలక నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, నగర అధ్యక్షుడు శ్రీకాంత్, సుమన్ తదితరులు బీఆర్ నాయుడును జూబ్లీహిల్స్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. తెలంగాణ నుంచి ప్రజా ప్రతినిధుల లెటర్లతో వచ్చే భక్తులకు కూడా ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా వారు చైర్మన్ బీఆర్ నాయుడును కోరారు. – మలక్‌పేట, నవంబర్ 25

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 25: హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి వార్డెన్‌ను ఆదేశించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బీసీ బాలుర,ఎస్సీ బాలికల,ఎస్సీ బాలుర,గిరిజన బాలికల పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వంటశాలను, స్టోర్ రూంలో కలియ తిరిగి పరిశీలించారు. తడి లేకుండా సామగ్రిని నిలువ ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత పాటించని అధికారులపై చర్యలు తప్పవని చెప్పారు. హాస్టళ్లలో కల్పిస్తున వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజని, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్ : లక్ష్మీనగర్ సబ్‌స్టేషన్ (చంపాపేట సెక్షన్) పరిధిలో 33/11కేవీ లైన్ల విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా మంగళవారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చంపాపేట ఏఈ (ఆపరేషన్) ఏఈ కె. శ్రీనివాస్ ఒక ప్రకటలో తెలిపారు.

11కేవీ వినయ్‌నగర్ ఫీడర్ పరిధిలో..

రెడ్డికాలనీ, కృష్ణానగర్, వినయ్‌నగర్ కాలనీ, ఎస్ఎస్ఆర్ కాలనీ, బీఎస్ఎన్ఎల్ కార్వర్ట్స్, చంపాపేట తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో....

ఆస్మాన్‌ఘడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ బడాబజార్, 11కేవీ ధర్మవంత్ కాలేజ్,11కేవీ చంచల్‌గూడ, 11కేవీ ఫర్హాత్ హాస్పిటల్,11కేవీ యాసీ జంగ్ మసీద్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10: 30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ మాతా కా కీడికీ, 11కేవీ గుడ్డి బౌలి,11కేవీ సీ- క్వార్టర్స్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గొలుసు దొంగ అరెస్టు

కందుకూరు, నవంబర్ 25 : మహిళ మెండలొంచి బంగారు పుస్తెల గొలుసును దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కందుకూరు పోలీసులు తెలిపారు.ఖమ్మం జిల్లా, మధిర మండలం, మాదుపల్లి గ్రామానికి చెందిన గ్యారపాటి స్వామి (37), మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన జంగమ్మ ఆమె కుమారుడితో కలిసి మేకలు మేపుతుండగా ఆమె కుమారుడు అవసరం నిమిత్తం పక్క గ్రామం బేగంపేట్‌కు వెళ్లాడు.ఒంటరిగా ఉన్న మహిళను చూసిన స్వామి, మాయమాటలు చెప్పి మెడలోంచి పుస్తెల తాడును దొంగిలించి బైక్‌పై పరారయ్యాడు, బాధితులు ఇచ్చిన సమాచారం మేరకు సీఐ సీతారాం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.



స్వామి (ఫైల్)

సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలి: విద్యార్థులు సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలని రాచకొండ కమిషరేట్ ట్రాఫిక్ ఎస్సై నర్సింహారావు, ఏఎస్సై పి.సోమ్‌నాథ్ అన్నారు. సోమవారం హయత్‌నగర్‌లోని ఓ పాఠశాలలో నాసా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ హోంశాఖ డాక్టర్ రవిచంద్ర స్పేస్,సైన్స్ అండ్ టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అంజనీదేవి, ఏజీఎం సతీశ్ , ఆర్ఐ వెంకట్‌రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ రఘువంశీ,డీన్ రఘుపతి, ఏవో ప్రమోద్‌గౌడ్, నాసా మెంటర్ సంతోష్, నాసా ఇన్‌చార్జి సనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. – హయత్‌నగర్, నవంబర్ 25

దిల్‌సుఖ్‌నగర్‌లో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

మలక్‌పేట పాస్టర్స్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో సంఘ కాపరులను సన్మానిస్తున్న అధ్యక్షుడు ఎర్రోళ్ల మాణిక్ అబ్రహం, సభ్యులు

మలక్‌పేట, నవంబర్ 25: మలక్‌పేట పాస్టర్స్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు దిల్‌సుఖ్‌నగర్‌లో ఘనంగా జరిగాయి. మలక్‌పేట, ఎల్బీనగర్, కొత్తపేట, అంబర్‌పేట, రామంతాపూర్, నాగోల్, బండ్లగూడ సరూర్‌నగర్ తదితర ప్రాంతాల సంఘ కాపరులు, క్రైస్తవ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ వేడుకల్లో సంఘ కాపరులు, క్రైస్తవ సంఘాల నాయకులను సత్కరించారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి హాజరుకాగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. మలక్‌పేట పాస్టర్స్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రోళ్ల మాణిక్ అబ్రహం, అనితా శోభారాణి, శ్రీధర్ రాజ్, యూకే ప్రవీణ్, బ్రదర్ జెరూసలేం మత్తయ్య, బిషప్‌లు సింగం, ఎంఎస్ దయానంద్, గోనె పిలిప్, డేవిడ్, సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ కమిషన్ చైర్మన్ దీపక్‌జాన్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు, బద్దం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సౌకర్యం కల్పించాలి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 25: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.వెంకటేశ్ కోరారు. సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన .. సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్‌కు ఫిర్యాదు చేశారు.

కార్మికుల సమస్యలపై ఐక్యంగా ఉద్యమిద్దాం

మణికొండ, నవంబర్ 25: కార్మికుల సమస్యలపై అందరూ కలిసికట్టుగా ఉద్యమించినప్పుడే తమ హక్కులను సాధించుకోగలుగుతామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్‌లు అన్నారు. నవంబర్ 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని మున్సిపల్ కార్మికులకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ సంకీర్తన ప్రభుత్వం కార్మిక , రైతు వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో 10 జాతీయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా, ఎస్‌కేఎం, వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యం గా దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 15 నుంచి 25 వరకు కరపత్రాలు పంపిణీ, సభలు, సమావేశాల ద్వార ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై విస్తృత ప్రచారంచేసి నవంబర్ 26న అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసనలు చేయాలని పిలుపునిచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యా ప్తంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో సుమా రు 65వేల మంది కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిగా పని చేస్తున్నారన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ కలెక్టరేట్: క్రిస్మస్ వేడుకలు-2024 కార్యక్రమాల్లో భాగంగా అర్హులైన అభ్యర్థులు, సంస్థలను గౌరవించుటకు నిర్ణయించిందని, అందుకు అర్హులైన క్రైస్తవ అభ్యర్థులు, సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె.వీణ ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవరంగం, వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా రంగాల్లో విశేషమైన సేవ లందించిన క్రైస్తవులు 30 సంవత్సరాల (వ్యక్తులు) 10 సంవత్సరాల పైబడి సేవ చేస్తున్న క్రైస్తవ సంస్థలు అర్హులను తెలిపారు. అర్హులైన అభ్యర్థులు, సంస్థలు డిసెంబర్ 5వ తేదీలోపు కలెక్టరేట్‌లోని మైనార్టీ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని సూచించారు.

బైక్ ఢీకొని పూజారికి గాయాలు

హయత్‌నగర్, నవంబర్ 25: బైక్ ఢీకొని ఓ పూజారికి తీవ్ర గాయాలైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, మునగనూరుకు చెందిన గణపతి కుమార్ (38), నగారం దేవసి నూతన ఇంటి గృహ ప్రవేశానికి పూజలు చేయడానికి ఆదివారం రాత్రి కాలినడకన బయలుదేరాడు. మునగనూరు వార్డు కార్యాలయం వద్ద రోడ్డు దాటుతుండగా అదే సమయంలో తొర్రూర్ నుంచి మునగనూరు వైపు వస్తున్న బైక్ నంబర్.టీఎస్08ఈడీ7967 అతివేగంగా వచ్చి గణపతి కుమార్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడు అదృశ్యం

హయత్‌నగర్, నవంబర్ 25 :ఇంటి నుం డి వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన చౌదరి కిశోర్‌కుమార్(20), కుటుంబ సభ్యులతో కలిసి హయత్‌నగర్‌లోని రామానుజనేయ కా లనీలో నివాసముంటున్నారు. చౌదరి కిశోర్‌కుమార్ ప్రైవేట్ జాబ్ చేస్తుంటాడు. ఆదివారం సాయంత్రం ఇంట్లో నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. అతడికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ ఉంది. దీంతో ఆందోళనకు గురైన కుటు ంబ సభ్యులు అతడి ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా దొరకలేదు. తండ్రి రమేష్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చౌదరి కిశోర్‌కుమార్ (ఫైల్)

యువతి అదృశ్యం

సైదాబాద్, నవంబర్ 25 : ఈవెంట్ డ్యాన్స్ డ్యూటీకి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులకు ఆలస్యంగా ఫిర్యాదు చేసిన ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్సై సాయికృష్ణ వెల్లడించారు. సైదాబాద్ సింగరేణికాలనీ వాంబే క్వార్టర్స్‌లోని బ్లాక్ నెంబర్ 3లో నివసించే ఎరగదింట్ల అలివేలు, యాదగిరి దంపతులు. అలివేలు జీహెచ్ఎంసీలో శానిటేషన్ విభాగంలోఉద్యోగిగా పనిచేస్తుంది. వీరికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నాడు. వీరి రెండో